ప్రజాశక్తి

మంగళవారం 25 జులై 2023 8 పేజీలు






గుంటూరు పల్నాడు

సిఎం జగన్ కొత్త పల్లవి

- మూడు రాజధానుల ప్రస్తావన లేకుండా ప్రసంగం
- అమరావతి అందరిదని వ్యాఖ్య
- పవన్‌పై మంత్రి జోగి, ఎంపీ నందిగం ఘాటు విమర్శలు



వెంకటపాలెంలో ఇళ్ల అనుమతి పత్రాలను పంపిణీ చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూడుననరేళ్లుగా మూడు రాజధానుల ఏర్పాటు, పరిపాలన వికేంద్రీకరణ గురించి తరచూ ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా అమరావతి అందరిదని, ఇక మీదట సామాజిక రాజధానిగా అమరావతి కొనసాగుతుందని ప్రకటించారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మే 26న సిఎం జగన్ ఇదే గ్రామంలో, ఇదే స్థలంలో ఇళ్ల స్థలాలు పంపిణీ సభలో పాల్గొన్నారు. తిరిగి జులై 24న ఈ స్థలాల్లో ఇళ్లనిర్మాణానికి మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో శంకుస్థాపన చేశారు. వెంకటపాలెం సభలో సిఎం మాట్లాడుతూ 50 వేలమంది పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మూడేళ్లుగా ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, రెండు నెలలుగా ఇళ్లు కట్టనివ్వకుండా టిడిపి నాయకులు అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేశారని అన్నారు. రాజధాని అంటే అన్ని తరగతులు వారు నివశించాలనే ఆలోచనకు చంద్రబాబు దూరంగా ఉన్నారని, అందుకే పేదలకు ఇళ్ల స్థలాలిస్తే డెమోగ్రఫికల్ ఇన్‌బ్యాలెన్సు వస్తుందంటూ కోర్టులను ఆశ్రయించారని విమర్శించారు. తాను పేదల తరుపున నిలబడి వారి కోసం పోరాడి పెత్తందారులపై విజయం సాధించానని అన్నారు. అమరావతిలో 50 వేల కుటుంబాలు రావడం వల్ల సామాజిక, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు.

రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పెత్తందార్ల కోటలను బద్దలు కొట్టి, పేదల పక్షాన నిలిచి, సుప్రింకోర్టు దాకా వెళ్లి వారిని గెలిపించిన జగనన్నకు అందరూ మద్దతివ్వాలన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించారు. తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారు. రాజధానిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు నివసించాలంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లారని, సామాజిక సమతుల్యత అంటే ఏమిటి? అని చంద్రబాబును ప్రశ్నించారు. పెత్తందార్ల పక్కన బడుగువర్గాల వాళ్ల ఇళ్ళు ఉండటం ఘోరమా, ప్రతిపక్షం పేదల పక్షాన ఉండాలి కానీ పేదలకు ఇళ్ళ స్థలాలు వద్దు అని కోర్టుకెళ్ళిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేశ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌పై తీవ్ర ▶ 2లో

గుంటూరు జిల్లాలో భారీ.. పల్నాడులో మోస్తరు..

గుంటూరు జిల్లాలో నేడు అతిభారీ వర్షసూచన



గుంటూరు బ్రాడీపేటలోని రహదారిపై వర్షపునీరు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండగా పల్నాడు జిల్లాలో ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తున్నాయి. పల్నాడు జిల్లాలో వర్షాల ప్రభావం తక్కువగా ఉండటంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. గుంటూరు జిల్లాలో మాత్రం ఆది, సోమవారాల్లో ఒక మోస్తరు నుంచిభారీ వర్షాలు కురిశాయి. మంగళవారమూ అతి భారీ వర్షం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. సోమవరం గుంటూరు, కొల్లిపర, దుగ్గిరాల, తాడికొండ, తెనాలి, పెదకాకానిలో కుండపోతగా వర్షం కురిసింది. జూన్ నెలలో గుంటూరు జిల్లాలో 97.1 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 105 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. జులైలో 164 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా ఇప్పటికే 195 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. పల్నాడుజిల్లాలో జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 131 మిల్లీ మీటర్లకు సోమవారం వరకు 63.2 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. జిల్లాలో గత వారం రోజులుగా ముసురు పట్టింది. శనివారం వరకు రెండు జిల్లాలో జల్లులతో కూడిన స్వల్పవర్షం కురవగా గత ▶ 2లో

వార్త మెయిన్‌లో



తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద నల్ల జెండాలు, నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతున్న రైతులు, మహిళలు

నల్ల జెండాలతో రాజధాని రైతుల నిరసన



రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

మోడీ దుష్పరిపాలన నుండి రైతులు, శ్రామికులను కాపాడాలని

30న కర్షక-కార్మిక సదస్సు


- జయప్రదం చేయాలని వివిధ సంఘాల పిలుపు
- పోస్టర్ ఆవిష్కరణ - పలు డిమాండ్లపై తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మోడీ దుష్పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలని కోరుతూ ఈనెల 30వ తేదీ విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగే కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు నరసరావుపేటలోని మార్కెట్ యార్డులో కార్మిక-కర్షక సదస్సు సోమవారం నిర్వహించగా రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించారు. రైతు సంఘం, కౌలురైతు సంఘం, సిఐటియు, ఎఐటియుసి, పికెఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్న సదస్సులో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలో రైతు పోరాట సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరల చట్టం ▶ 2లో

అన్ని విధాలా అండగా ఉంటా

- మృతుల కుటుంబాలకు హీరో సూర్య హామీ
- వీడియో కాల్ ద్వారా పరామర్శ



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సినీహీరో సూర్య పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేసే క్రమంలో పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని యక్కలవారిపాలెంలో నక్క వెంకటేష్, పోలూరు సాయి అనే ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. ఇది తెలిసిన సూర్య వెంటనే స్పందించారు. మృతుల కుటుంబాలతో వీడియో కాల్‌లో మాట్లాడి పరామర్శించారు. భర్తను గతంలోనే కోల్పోయిన తాను ఇప్పుడు కొడుకునూ పోగొట్టుకున్నానని మృతుల్లో ఒకరి తల్లి కన్నీరు మున్నీరుగా విలపించారు. దీనికి చలించిపోయిన సూర్య మాట్లాడుతూ పోయిన ప్రాణాలను తీసుకురాలేమని, అయితే మీ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని చెప్పారు. అమ్మాయికి మంచి ఉద్యోగం ఇప్పించే భాద్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.



విగ్రహం వద్ద విజయబాబు, వీసీ రాజశేఖర్ తదితరులు

వర్సిటీలో అల్లూరి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా విజయబాబు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థినీ విద్యార్థులు అల్లూరి సీతారామరాజు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్నికణం అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. వీసీ మాట్లాడుతూ తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన విప్లవ జ్యోతి, గొప్ప దేశ భక్తుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ సందర్భంగా ఆల్లూరి సీతారామరాజుపై కళా రూపాలను ప్రదర్శించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు వారసులు శ్రీరామరాజును సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ క్షత్రియ సేవా సమితి సెక్రటరీ నడింపల్లి నానిరాజు, వర్సిటీ రెక్టార్ పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

జగనన్నకు చెబుదాంకు 170 అర్జీలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం (స్పందన) ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి వచ్చే ప్రజా ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాల్ నందు సోమవారం ప్రజల నుండి 170 మంది అర్జీలను జెసి శ్యామ్ ప్రసాద్, డిఆర్ఒ వినాయకంతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. అర్జీదార్లకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భోజనాన్ని ఏర్పాటు చేశారు.



కంప్యూటర్ సెట్‌ను అందిస్తున్న సులేమాన్ సోదరుడు జబ్బార్ తదితరులు

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి - యద్దపాడు

మండలంలోని తిమ్మాపురం జెడ్పీ హైస్కూల్‌కు కోడెరేపో సంస్థ డైరెక్టర్ షేక్ సులేమాన్ రూ.50 వేలతో కంప్యూటర్ సెట్‌ను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సులేమాన్ సోదరుడు షేక్ జబ్బార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే అందుకు విద్య ఒక్కటే ఏకైక మార్గంగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎ.వెంకటాద్రి నాయుడు, కంప్యూటర్ శిక్షకులు షేక్ సాధిక్, షేక్ సైదాబాష, న్యాయవాది ఎం.భానుప్రసాద్, ఉపాధ్యాయులు ఎ.ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఖాజావలి, శివనాగేశ్వరరావు, ఎలీషా, రమాదేవి, రీటా, చాముండేశ్వరీ పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో భారీ.. పల్నాడులో మోస్తరు..

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల్లో వర్షాలు ఊపందుకున్నాయి. పల్నాడు జిల్లాలో ముప్పాళ్ల, నకరికల్లు, పెదకూరపాడులో మోస్తరుగా వర్షం కురిసింది. గత 24 గంటల్లో కొల్లిపరలో అత్యధికంగా 83.2, దుగ్గిరాల 67.8, తాడికొండ 56.2, తెనాలి 54.2, పెదకాకాని 50, మంగళగిరి 47.6. చేబ్రోలు 47.6, తాడేపల్లి 32.4, గుంటూరు పశ్చిమ 36.4. గుంటూరు తూర్పు 30.4, వట్టిచెరకూరు 21.2, పొన్నూరు 19.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గతవారం రోజులుగా నాన్పుడు వానకు రవడం వల్ల రహదారులన్నీ బురదమయంగా మారాయి. తాజగా భారీ వర్షాలతో చాలా రోడ్లు మరింత దెబ్బతిన్నాయి. రోడ్లపైకి నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. భారీ వర్షం కురిసిన తరువాత రెండు గంటల పాటు గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. డెల్టాలో భారీవర్షాలతో వెదపద్ధతిలో సాగు చేసిన వరిపంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆదర్శ రైతులకు కలెక్టర్ సన్మానం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా: వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ విభాగాల్లో ఉత్తమ పద్ధతులను అనుసరించి లాభదాయక వ్యవ సాయం లో నైపుణ్యం సాధించిన పలువురు రైతులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సత్కరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'రైతుకు వందనం'లో భాగంగా ఆదర్శ రైతులకు అభినందనలు తెలపడంతోపాటు ఆదర్శ రైతు ధ్రువపత్రాలను అందజేశారు.

మట్టి తరలింపుపై సవాళ్లు.. ప్రతిసవాళ్లు

- తవ్వకాలు చేసిన ప్రదేశంలో శ్రేణులతో బైటాయంచిన జీవీ ఆంజనేయులు
- నిరూపించాలని ఎమ్మెల్యే సవాలు
- పరువు నష్టం దావా కేసు వేస్తానని హెచ్చరిక

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ భూమిలో మట్టిని ఆవుల ఫారం పరిశ్రమకు అక్రమంగా తరలించి మట్టిని దొంగిలించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వినుకొండ మండలం వెంకుపాలెం రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 1 ప్రభుత్వ భూమిలో సోమవారం టిడిపి శ్రేణులతో కలిసి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే ఇసుక, మట్టి మాఫియాలను నడుపుతున్నారని, గుండ్లకమ్మ నుండి కొన్ని వేల ట్రక్కులు ఇసుకను తరలించి రూ.కోట్లు గడించారని ఆరోపించారు. తన సొంత స్థలంలో ఆవుల పరిశ్రమకు



టిడిపి శ్రేణులతో కలిసి ఆందోళన చేస్తున్న జీవీ ఆంజనేయులు



పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

అవసరమైన మట్టిని వెంకుపాలెం రెవెన్యూ ప్రభుత్వ భూమి నుండి వేల లారీల మట్టిని అక్రమంగా తరలించాలని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి వెంచర్లు వేయించారని, కొన్నిచోట్ల పేద రైతుల భూములు కూడా లాక్కున్నారని, ప్రతిఘటించిన వారిపై దాడులు చేయించి తప్పుడు కేసులు కూడా పెట్టించారని విమర్శించారు. సమాచారం తెలుసుకున్న వినుకొండ తహశీల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ, విఆర్వోలు సంఘటన ప్రాంతానికి చేరుకోగా తహశీల్దార్ కిరణ్‌కుమార్‌కు జీవీ ఆంజనేయులు వినతిపత్రం ఇచ్చారు. తహశీల్దార్ స్పందిస్తూ ఎమ్మెల్యే ఆవుల ఫారానికి మట్టి తరలించినట్లు ఆధారం లేదన్నారు. ఎమ్మెల్యే పొలంలో పునాదుల కోసం మట్టి తవ్వకాలు చేసి కుప్పలుగా వేసి ఉండటం గుర్తించామనానరు. ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు జరిపిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఇదిలా ఉండగా మట్టి అక్రమ తవ్వకాలంటూ జీవీ ఆంజనేయులు చేస్తున్న ఆరోపణలు నీచ రాజకీయమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఖండించారు. తన పొలలోకి మట్టిని తోలామని ఆధారాలుంటే నిరూపించాలని సవాలు విసిరారు. తన పొలంలో డెయిరీ ఫాం నిర్మాణం కోసం నేలను చదును చేసి, పునాదులు కోసం తీసిన మట్టిని కుప్పగా పోశామన్నారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన జీవీ ఆంజనేయులపై పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు. డైరీ ఫాం నిర్మాణంలో ఉండగా ఇక్కడ అనేక రకమైన, విలువైన పరికరాలు, పనిముట్లు ఉన్నాయని, అవి ఏమైన అపహరణ అయితే పూర్తి భాధ్యత జివి ఆంజనేయులు వహించాల్సి ఉంటుందని అన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

లంక భూముల రైతులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

పెద్ద కొండూరులో అనేక సంవత్సరాలుగా పేదలు సాగు చేసుకుంటున్న లంక భూములకు పట్టాలివ్వాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ లంక భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో వారి భూములు, రైతులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదని, ఈ-క్రాప్ బుకింగ్ కూడా చేయడం లేదని చెప్పారు. పాస్‌బుక్‌లు లేని కారణంగా పంట రుణాలు, పంట నష్టపరిహారాలు, ఇతర వ్యవసాయ సబ్సిడీలు, రాయితీలు రైతులు పొందలేకపోతున్నారని తెలిపారు. దీంతో పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారని న్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.బాలరాజు, ఇ.అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సాగు చేసుకుంటున్న లంక, పోరంబోకు, బంజరు ఇతర భూములకు పట్టాలిస్తామని నిర్ణయం చేసిందని, దాన్ని వెంటనే అమలు చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులను సమీకరించి వారికి పట్టాలు వచ్చేదాకా పోరాడుతామన్నారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో కౌలురైతు సంఘం మండల కార్యదర్శి ఎం.నాగమల్లేశ్వరరావు, అధ్యక్షులు బి.అమ్మిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.విజయలక్ష్మి, రైతులు ఎం.పుట్లమ్మ, బి.సాంబయ్య, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.సాంబశివరావు, ఆర్.రమేష్‌బాబు, ఎ.వేణు, నాంచారయ్య, వీర్రాజు పాల్గొన్నారు.

30న కర్షక-కార్మిక సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

తేవాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని, కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తెచ్చి రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై జరిగే సదస్సుకు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరవ్వాలన్నారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు డి.శివకుమారి, మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని, ఇవి అమలైతే కార్మికులు బానిసలుగా మారతారని ఆందోళన వెలిబుచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి యు.రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈవూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూటికి 60 శాతం ప్రజల ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షోభంలోకి నెడుతున్నాయని, ఐక్య పోరాటాల ద్వారా దీన్ని రక్షించుకోవాలని అన్నారు. పల్నాడులో వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేయాలని, మిర్చి రైతులకు దిగుబడి ఆధారిత బీమా అమలు చేయాలని, సిమెంటు పరిశ్రమల కోసం తీసుకున్న భూముల్లో పరిశ్రమల నిర్మాణం జరిగే వరకూ ఆ భూములు సాగు కోసం రైతులకు అప్పగించాలనే డిమాండ్లను ఆమోదిస్తూ సదస్సు తీర్మానించింది. మణిపూర్‌లో హింసకాండను తక్షణమే ఆపివేయాలని, ఈ మారణ హోమానికి కారకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ తీర్మానించింది. వివిధ సంఘాల నాయకులు జి.బాలకృష్ణ, కె.రామారావు, జి.మల్లేశ్వరి, కె.ఏడుకొండలు, గుంటూరు విజయకుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. షేక్ సిలార్ మసూద్, కె.ఆంజనేయులు, వై.వెంకట్, పి.రంగయ్య, జి.పిచ్చారావు, టి.హనుమంతరావు, వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

సిఎం జగన్ కొత్త పల్లవి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలు చేశారు. సామాన్యుల ఆకలి, పేదవాడి బాధ సిఎం జగన్‌కు తెలిసినంతగా ఎవరికి తెలియదన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సిఆర్‌డిఎ పరిధిలో 1402.58 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 25 జగనన్న కాలనీల్లో 50,793 మందికి ఇంటి పట్టాలను సిఎం పంపిణీ చేశారని, రెండు నెలలు కూడా తిరగక ముందే లబ్దిదారులందరికి ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందించారని చెప్పారు. లబ్దిదారులందర్నీ ఇంటి నిర్మాణాల ఆప్షన్ల గురించి వివరాలు సేకరించి ఎక్కువ మంది ఆప్షన్ 3ని ఎంపిక చేసుకోవడంతో ఇంటి నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్లను ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. సిఆర్‌డిఎ పరిధిలో 25 లేఅవుట్లలో విద్యుత్ సదుపాయాలకు రూ.326.51 కోట్లు, ఇళ్ల నిర్మాణాల కోసం తాత్కాలిక నీటి సరఫరా కొరకు రూ.31.79 కోట్లు, అనుసంధాన రహదారుల ఏర్పాటుకు రూ.7.61 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజధానిలో పేదల సొంతింటి కల సాకారమైందన్నారు. అతి త్వరలోనే పేదలు ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని సంతోషంగా గృహ ప్రవేశాలు చేసుకునేలా మీరందరూ కూడా వారికి అండగా నిలబడాలని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా వెంకటపాలెం సభకు గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన లబ్ధిదారులు, వైసిపి కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తొలుత మంగళగిరి మండలం కృష్ణాయపాలెం మూడు లే అవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పైలాన్ ఆవిష్కరించారు. లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సామాజిక మౌలిక సౌకర్యాలకు సంబంధించి రూ.73.74 కోట్లతో 11 అంగన్‌వాడీ కేంద్రాలు, 11 పాఠశాలలు, 11 డిజిటల్ లైబ్రరీలు, 12 ఆసుపత్రుల భవనాల నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లే అవుట్ల పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం లే అవుట్‌లో లబ్ధిదారు ఈపూరి జీవరత్నంకు సంబంధించి నిర్మించిన ఇంటిని ముఖ్యమంత్రి ప్రారంభించి, పరిశీలించారు. ఆ కుటుంబాలకు ఇంటి మంజూరు పత్రాలను ఇచ్చారు. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన లబ్ధిదారులతో సిఎం గ్రూపు ఫొటో దిగారు.

కృష్ణా నదిలో పురాతన విగ్రహాలు లభ్యం



ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట మండలం అంబటిపూడి గ్రామం కృష్ణానదిలో పురాతన విగ్రహాలు సోమవారం దర్శనమిచ్చాయి. ఈ విషయం తెలియడంతో గ్రామస్తులు నదిలోని విగ్రహాలను చూసేందుకు బారులు తీరారు. పురాతన విగ్రహాల్లో శివలింగం, నందీశ్వర్లు, గ్రామ దేవతల అమ్మ వార్ల విగ్రహాలు ఉన్నాయి. మొత్తం 11 విగ్రహాలు నదిలో ఒకే చోట పడి ఉన్నాయి. గ్రామానికి చెందిన తాగునీటి పథకం సమీపంలో ఈ విగ్రహాలు కనిపించాయి. అంబటిపూడి నుండి ఆవల వైపు కృష్ణా జిల్లా కొరవటికల్లు గ్రామానికి నదిలో లోతు తక్కువ ఉన్న దగ్గర నుండి నడుచుకుంటూ వెళుతుంటారు. ఈ క్రమంలో ఇసుక మేటల మధ్య విగ్రహాలు కాలికి తగలడంతో ఒక్కొక్కటిగా మొత్తం 11 విగ్రహాలు బయటపడ్డాయి. నీటిలో కొట్టుకు వచ్చాయని కొం దరు, ఎవరో తీసుకువచ్చి ఇక్కడ పడవేశారని మరికొందరు చెబుతున్నారు.

యుపిహెచ్‌సిని సందర్శించిన తమిళనాడు హెల్త్ సిస్టం ప్రాజెక్టు డైరెక్టర్



ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఆత్మకూరు గణపతి నగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సోమవారం తమిళనాడు హెల్త్ సిస్టం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. గోవిందరావు సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఈ హెచ్ ఆర్) పటిష్టంగా అమలవుతున్న నేపథ్యంలో తమిళనాడులో ఈ హెచ్ ఆర్ మరింత మెరుగుపరిచేందుకు ఈహెచ్‌ఆర్ గురించి అధ్యయనం చేశారు. ఈ హెచ్ ఆర్ గురించి స్టేట్ నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి డైరెక్టర్ కి వివరించారు. ఎన్ సి డి- సి డి, హెల్త్ రికా ర్డులు, ల్యాబ్ టెస్టులు, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ ఎలా అమలు చేస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏబిడిఎం నోడల్ ఆఫీ సర్ బి వి రావు, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

ప్రజాశక్తి-తాడేపల్లి

'చలో కృష్ణాయపాలెం'కు పిలుపునిచ్చిన నేపథ్యంలో జనసేన నాయకులను తాడేపల్లి పోలీ సులు అరెస్టు చేశారు. ఉండవల్లికి చెందిన ముగ్గురు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని మధ్యాహ్నానికి సొంతపూచీ కత్తుపై విడుదల చేశారు. అరెస్టులను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.

పాము కాటుతో మృతి

ప్రజాశక్తి-ఈపూరు



మృతుడు శివయ్య

పాము కాటుతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కొచ్చర్లలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన తన్నీరు శివయ్య (55) తన దోస తోటలో పని చేస్తున్న క్రమంలో పాముకాటుకు గురయ్యాడు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయనకు వైద్య సిబ్బంది చికిత్స అందించే సమయంలో నోటి నుండి నురుగు కక్కుతూ అక్కడికక్కడే మృతి చెందాడు. శివయ్య మృతదేహాన్ని జనసేన పార్టీ నాయకులు నిశ్శంకర శ్రీని వాసరావు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరా మర్శించారు.

జీవిత బీమా సంస్థను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - వినుకొండ



జీవిత బీమా సంస్థను కాపాడుకునేందుకు ఎల్ఐసి ఏజెంట్లు అందరూ కలిసి పనిచేయాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఆర్గ నైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఏఓఐ) ఏజెంట్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవి కిషోర్ పిలుపు నిచ్చారు. ఎల్ఐసి ఏఓఐ వినుకొండ బ్రాంచ్ సర్వసభ్య సమావేశం సన్నిగంటి కోటేశ్వరరావు అధ్యక్షతన బ్రాంచి ఆవరణలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రవికిషోర్ మాట్లాడుతూ జీవిత బీమా పై పొంచి ఉన్న ప్రమాదాలను కాపాడుకునేందుకు, ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏజెంట్లు ఐక్యంగా ఉండాలని అన్నారు. పాలసీదారుల ప్రయోజనం దష్ట్యా జీఎస్టీని ఎత్తివేయాలని, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రా ట్యూటీని పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టి.కోటేశ్వరరావు, మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు వై.గాంధీ రామ్మోహన్ రావు, నరసరావుపేట బ్రాంచ్ అధ్యక్షులు నబీ బాజీ, బ్రాంచ్ నాయకులు బొంకూరి వెంక టేశ్వర్లు, జ్వాలా నంసింహారావు, బ్రహ్మయ్య, చిన్న శీను పాల్గొన్నారు.

ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్



ప్రజాశక్తి - చిలకలూరిపేట

పేటను మంత్రి రజిని ఆమె కుటుంబీ కులు లూటీ చేశారని, ఆదాయ మార్గాలపై తప్ప ఓట్లేసిన ప్రజలపై శ్రద్ధ లేదని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. సోమవారం పసుమర్రులో తాగునీటి సరఫరా పథకం, షాదీఖానా పనులపై సెల్ఫీ దిగి మంత్రి రజినికి సవాలు విసిరారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ దాదాపు 90 శాతం పూర్తయిన తాగునీటి పథకాన్ని కూడా అందుబాటులోకి తీసుకు రాలేని దుస్థితిలో మంత్రి ఉన్నారని, పసుమర్రులో తాగునీటి సరఫరా పథకం పునరుద్ధరణ కోసం తెలుగుదేశం హయాంలో రూ.6 కోట్ల నాబార్డు నిధులతో పనులు ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా దీనిని పూర్తి చేయ లేకపోయిందని, ప్రజలకు ఉపయోగపడే తాగునీటి పథ కాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాలేని మంత్రి సిగ్గుపడాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



ఆదిత్యరెడ్డికి లక్ష రూపాయల చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

బ్లడ్ క్యాన్సర్ బాలుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం రామిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పద్నాలుగేళ్ల బాలుడు కేతే సూర్య ఆదిత్య రెడ్డి గత కొంత కాలంగా బ్లడ్ క్యాన్సర్ (స్టేజ్-1)తో బాధ పడుతున్నాడు. గుంటూరు జిల్లా వెంకటాయపాలెంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బాలుడి తండ్రి నాగేశ్వరరెడ్డి తన బాలుడితో కలిసి వైద్య సహాయం కోసం ఆర్థికసాయం చేయాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి బాలునికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు సోమవారం కలెక్టరేట్‌లో అతనికి ఈ చెక్కును అందించారు. బాలుడి కి ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు : నవయుగ కవితా చక్రవర్తి, విశ్వనరుడు గుర్రం జాషువ 52 వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆనందపేటలోని సుద్దపల్లి డొంక లూథరన్ సమాధుల తోటలోని స్మారక జ్ఞాపిక (సమాధి) వద్ద సాహిత్య అభిమానులు పాల్గొని సోమవారం నివాళులు అర్పించారు. గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ సంయుక్త కార్యదర్శి అనిల్‌కుమార్, దారి వేముల మాట్లా డుతూ తెలుగు సాహిత్య చరిత్రలో సాహిత్య ప్రక్రియలు ప్రారంభం కాకముందే జాషువా వివిధ ప్రక్రియలలో సాహిత్య సృష్టి చేశారని అన్నారు. జాషువా చనిపోయి అర్ధ శతాబ్దం అయినా వారి సాహిత్యం ద్వారా ప్రజల్లో జీవించి ఉన్నారని అన్నారు.

ప్రజాశక్తి-తెనాలి : పట్టణానికి చెందిన జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని జాషువా విగ్రహానికి నివాళులర్పించారు. సమితి అధ్యక్షులు జె.న్యూటన్ మాట్లాడుతూ మూఢాచారాలను నిరసిస్తూ, సామాజిక చైతన్యానికి, దళిత జాతి చైతన్యానికి అద్వితీయ మైన సాహిత్యాన్ని ప్రదర్శించా రన్నారు. అనంతరం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో జాషువా వర్ధంతి సభ నిర్వహించారు. పట్టణ రంగస్థల కళాకారులతో జాషువా పద్యగాన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఉన్నం యెహెస్కేలు, ఏఎన్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరపర్తి అబ్రహాంలింకన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, బేతాళ కృష్ణమోహన్, ఎం.కాంతా రావును ఆత్మీయ పురస్కారాలతో సత్కరించారు. స్థానిక కొత్తపేటలోని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జాషువా వర్ధంతి నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు వజ్రాల రామకృష్ణమూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. జాషువా సాహిత్యంపై మాతంగి సత్యసాగర్, బెన్హర్, డివిఎల్ సోమయ్యశాస్త్రి, నారాయణరావు ప్రసం గించారు. జాషువా పద్యాలను జల్లి గరటయ్య, వై.చింపయ్య ఆలపించారు. కార్యక్రమంలో బొమ్మదేవర వెంకటేశ్వరరావు, బి.హృదయరాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : స్థానిక గుర్రం జాషువా సేవా సమితి కార్యాలయంలోపట్టణ సమితి సభ్యులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శులు డి.సామ్యేలు, టి.వెంక టయ్య, టి.బాబు, బి.బాబూరావు, రాము పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యా లయంలో జాషువా చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దామర్ల రాజు, తోట పార్థ సారథి, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మైనర్ బాబు, ఎం వెంకట్, వై భాగ్యరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం :పొనుగుపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు యలం సింగయ్య, తగిరిశ వెంకయ్యలు జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.నంతరం ఎస్.ఎం వలి మాట్లాడారు.



జాషువా స్మారక జ్ఞాపిక వద్ద నివాళులు



తాడేపల్లిలో



తెనాలిలో



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 34,937
మిర్చి ఎగుమతి	: 33,358
మిర్చి నిల్వ	: 9,933

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 25,000
నెం.5	12,500 - 16,500
273	15,500 - 17,000
341	12,000 - 24,000
4884	11,000 - 11,000
సూపర్10	12,500 - 12,500
నాన్ ఎసి	
తేజ	9,500 - 24,000
బడిగి	11,000 - 26,000
దేవనూరు డీలక్స్	18,000 - 19,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	11,000 - 22,200
నెం.5	23,000 - 23,500
273	18,000 - 21,000
341	15,000 - 21,500
తేజ	11,500 - 24,500
బడిగి	12,500 - 25,200
దేవనూరు డీలక్స్	18,000 - 18,000
తాలుకాయలు	6,000 -13,000




గుంటూరు బ్రాంచ్ కెనాల్‌కు నీటిని విడుదల చేస్తున్న మురళి

తాగునీటి చెరువులను నింపండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి తాగునీటి అవసరాల కోసం 5 టీఎంసీల నీటిని విడుదల చేశారని, గుంటూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలో ఉన్న తాగునీటి చెరువులను నింపుకోవాలని ఎన్ఎస్‌పి ఇఇ ఎం.మురళి విజ్ఞప్తి చేశారు. నకరికల్లు హెడ్ రెగ్యులేటర్ వద్ద గుంటూరు బ్రాంచ్ కెనాల్‌కు ఆయన నీటిని సోమవారం విడుదల చేశారు. ఈ నీటిని గ్రామీణ నీటి సరఫరా విభాగం, ప్రజారోగ్య శాఖ అధికారులు వారి పరిధిలోని తాగునీటి చెరువులకు పెట్టించాలని చెప్పారు. సత్తెనపల్లి, నర్సరావుపేట, చిలకలూరిపేట మున్సిపాలిటీలకు తాగునీటి అవసరాల నిమిత్తం మంగళవారం నీటిని విడుదల చేస్తామని వెల్లడించారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

అంగన్వాడీలకు బిఎల్ఒ డ్యూటీలొద్దు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అంగంన్వాడి టీచర్లకు బిఎల్ఒ డ్యూటీలను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. మహేష్ మాట్లాడుతూ గతంలో బిఎల్ఒ డ్యూటీలు వల్ల ఎదురైన ఇబ్బందులను ఉన్నత అధికారులకు మొరపెట్టుకోగా వారు అంగన్వాడీ టీచర్లకు ఈ డ్యూటీలను రద్దు చేశారని చెప్పారు. అయితే ప్రస్తుతం మళ్లీ డ్యూటీలు వేయటం వల్ల ఫ్రీ స్కూల్స్ నడపడం, ఆన్‌లైన్ రికార్డులు పంపడం, గర్భిణులకు, బాలింతలకు, సకాలంలో పోషకాహారం అందించడంలో ఆటంకాలు ఏర్పడతాయని చెప్పారు. ఇప్పటికే తీవ్ర పనిభారాన్ని మోస్తున్న అంగన్వాడీలకు అదనపు పనులు వద్దని, పైగా స్థానిక రాజకీయ కారణాలతో గ్రామాల్లో రాజకీయ వేధింపులకు అంగన్వాడీలు గురవుతున్నారని, గతంలో పలు ఘటనలూ చోటుచేసుకున్నాయని వివరించారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీలను బిఎల్ఒ డ్యూటీని మినహాయించాలని కోరారు. లేకుంటే ఈ ఉన్నతాధికారుల దృష్టికీ ఈ సమస్యలను తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, ఉమాదేవి, సుశీల, దుర్గ భవాని, పద్మ, ప్రభావతి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

విశ్వనరునికి ఘన నివాళులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

మనిషిని మనిషిని గౌరవించాలని, కులం అడ్డు గోడల్ని కూల్చేయాలని విశ్వనరుడు జాషువా తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మండల కార్యదర్శి ఎస్.రాజకుమార్ అన్నారు. జాషువా వర్ధంతి సందర్భంగా సోమవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మను భావజాలానికి వ్యతిరేకంగా ఉన్నతమైన చదువులు చదువుకున్నారని, ప్రజా వైతాళికునిగా, ఉపాధ్యాయునిగా, శాసన మండలి సభ్యునిగా సమాజాభ్యున్నతికి పాటుపడ్డారని చెప్పారు. జాషువా రచనలను నేటి యువత అధ్యయనం చేయాలని కోరారు. చిలకలూరపేటలోని శాఖా గ్రంథాలయంలో జన విజ్ఞాన వేదిక, జ్ఞానేశ్వర అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ముఖ్య అతిథిగా సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు మాట్లాడారు. రాష్ట్ర అధికార భాషా సంఘ సభ్యులుగా ఎంపికైన డాక్టర్ కె.వెంకటేశ్వర్లును సత్కరించారు. తొలుత విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఎం.వెంకట కోటయ్య, జి.నారాయణ, డి.కొండయ్య, సిహెచ్.విన్సెంట్‌పాల్, డి.బుజ్జిబాబు, గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి డి.వీర్రాజు, గార్డ్స్ సంస్థ ఉపాధ్యక్షులు జి.యాకోబు, సలహాదారులు మాజీ ఎజిపి డి.చిట్టిబాబు పాల్గొన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జాషువా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. హెచ్ఎం పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల వివక్షకు గురైన జాషువా పట్టుదలతో చదువుకుని పదేళ్లపాటు ఉపధ్యాయునిగా పని చేశారని చెప్పారు. మూఢాచారాలపై తిరుగుబాటు చేశారని, తన రచనల ద్వారా సమాజంలో చైతన్యం తెచ్చారని అన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం.సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు ఎ.నీలిమ పాల్గొన్నారు. సత్తెనపల్లిలోని వావిలాల ఘాట్ వద్ద వున్న జాషువ విగ్రహానికి వైసిపి పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకా జయపాల్ పూలమాలలేసి నివాళులర్పించారు. మనిషిని మనిషిని వేరుచేసే కుల రక్కసిని జాషువా తన కవితాస్త్రాలతో చీల్చి చెండాడని చెప్పారు. కార్యక్రమంలో పి.నాగేశ్వరావు, సిహెచ్.రమణయ్య, జి.రాము, వి,అఖిల్, సిహెచ్.డానీ, బి.అనీల్ పాల్గొన్నారు.






పేదలకు భూముల కోసం భూ సదస్సు

27న తరలిరావాలని బైక్‌యాత్ర ద్వారా ప్రచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు గురజాల ఎంపిడిఒ కార్యాలయం వద్ద జరగనున్న నియోజకవర్గ స్థాయి భూసదస్సు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎలక్ష్మీశ్వరరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మండలంలోని జానపాడు, తుమ్మలచెరువు, పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి, శ్రీనివాసనగర్ తదితర గ్రామాల్లో సోమవారం బైక్ యాత్ర ద్వారా ప్రచారం చేశారు. లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు పేదలకు భూములు పంచుమంటూనే మరోవైపు పేదల నుంచి గుంజుకున్న భూములను భూస్వాములకు రెగ్యులరైజ్ చేయడానికి వీలుగా చట్ట సవరణ చేస్తోందని విమర్శించారు. అసైన్మెంట్ భూములను అమ్మరాదు, కొనరాదు అని 9/77 పిఒపి చట్టం చెబుతున్నా ఆ చట్టాన్ని ఉల్లంఘించి అసైన్మెంట్ చేసిన భూములను 20 ఏళ్లు దాటితే సర్వహక్కులు ఇస్తున్నామనే పేరుతో అమ్ముకోటానికి అవకాశం కల్పిస్తోందని చెప్పారు. ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో 58 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూముల్లో దాదాపు 26 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని, వాటన్నింటినీ రెగ్యులరైజ్ చేసుకోవడానికి ఈ చట్ట సవరణ అవకాశం ఇస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్ట సవరణను వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఒకవేళ అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తే ప్రభుత్వమే కొనుగోలు చేసి ఈ భూములను మళ్లీ భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గురజాల నియోజకవర్గంలో పేదలకు భూములు పంపిణీ చేయడానికి రకరకాల భూములున్నాయని, వాటిని గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని కోరడం కోసమే సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు.



తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు

పుస్తకాల కోసం విద్యార్థుల ధర్నా

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో ఇంటర్ విద్యార్థుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వ కళాశాలల్లోని ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. తొలుత విద్యార్థులు అచ్చంపేట రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ గురుకుల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందచేయాలని కోరారు. గతేడాది సకాలంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వని కారణంగా 36 శాతం మంది విద్యార్థులే ఉత్తీర్ణులయ్యారని గుర్తు చేశారు. కళాశాల ప్రారంభమై నెల కావస్తున్నా ఇంతవరకు పుస్తకాలు ఎందుకు ఇవ్వటంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో 470 ఇంటర్మీడియట్ కళాశాలలు ఉంటే కేవలం 200 కళాశాలకే ప్రిన్సిపాల్స్ ఉన్నారని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా మైదానం ఉన్నా పీడీ లేరని, తక్షణం పీడీని నియమించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ సత్తెనపల్లి డివిజన్ కార్యదర్శి డి.అమూల్య, నాయకులు జి.గోవిందు, ఇట్లాస్, సాంబశివరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మణిపూర్‌లో శాంతి భద్రతలను కాపాడండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్, టౌన్ : మణిపూర్‌లో శాంతిభద్రతలను కాపాడి కుకీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళల పై అకృత్యాలకు నిరసనగా సత్తెనపల్లి తహసిల్దార్ కార్యా లయం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు గద్దె ఉమశ్రీ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, సిఐటియు నాయకులు పురుషోత్తం, మస్తాన్ రావు, వెంకట నారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక కోర్టు వద్ద న్యాయవాదులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మహిళలపై అమానుష దమనకాండ దేశం మొత్తాన్నీ దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.లింగారెడ్డి, న్యాయవాదులు చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, ఎన్.వేణుగో పాల్, డి.దస్తగిరి, జయరామ్, బి.శ్రీనివాస్‌బాబు, సయ్యద్ అబ్దుల్ రహీమ్, బి.సంగీతరావు, కాజావలి పాల్గొన్నారు.



ప్ల కార్డులతో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మణిపూర్ ఘటనపై ప్రజాసంఘాల నిరసన



పెదనందిపాడు నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హత్యాకాండను సభ్యసమాజం వ్యతిరేకించాలని మహిళలను వివస్త్రను చేసి ఊరేగించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. సోమవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన లో ఆయన మాట్లాడారు. గత మూడు నెలల నుండి మణి పూర్ లోఅల్లర్లు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం అసలైన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్ లో జరుగుతున్న దాడులుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వెంటనే నిందితులను అరెస్టు చేయాలని లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో సి.పి.ఎం.మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మంగళగిరి :మణిపూర్ లో జరుగుతున్న ఘటనలపై మంగళగిరి బార్ అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ కార్యాల యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు ఎస్ రామచంద్ర రావు, జి జాన్ బాబు, బి నాయుడమ్మ, ఎస్ సురేష్, ఎస్ ప్రసన్న, ఎన్ రజిని, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



మంగళగిరిలో క్యాండిల్స్‌తో నిరసన

నిధులు కేటాయించకపోతే ఆందోళన ఉధృతం

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

టప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం నిధులు వెంటనే కేటాయించాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి తెలిపారు. సోమవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం నాయకులు జంపని రామారావు అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతు ఆరు దశాబ్దాలుగా రైతసంఘాల ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 50 గ్రామాలకు సాగు, తాగునీరు అదించే ఈ ప్రాజెక్టునకు నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సర్దుబాలు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇతర ఛార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత విధానల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవన్నారు. పెట్రోల్, డీజిల్ , వంటగ్యాస్ ధరలు నానాటికి పెరుగుతున్నాయని, సామాన్య ప్రజల ఆదాయాలు మాత్రం పెరగడం లేదన్నారు. పాలకులు ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపిచ్చారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో తాగునీటి కుళాయిల్లో మురికి నీరు వస్తున్నాయని ఫిల్టర్ బెడ్‌లు పనిచేయడం లేదని చెప్పారు. ఆనీటిని వాడటం వల్ల దురద చర్మ వ్యాధులు వస్తున్నాయని కొందరు తమ దృష్టికి తెచ్చారన్నారు. తాగునీరు కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించి ఈ ప్రాంతంలో ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, డి రమేష్‌బాబు మాట్లాడుతు వ్యవసాయ సీజన్ ప్రారంభమ య్యిందని, ఆర్‌బికెల ద్వారా ఎరువులు, విత్తనాలు అందు బాటులో ఉంచా లన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు ఇవ్వాలన్నారు. సమా వేశంలో నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, మద్దూరి రమణ, చుక్కా యానాదులు, ఫణిదం భువనేశ్వరి, వంశీ పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా స్పందనకు 128 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశమంది రంలో సోమవారం స్పందన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్‌రావు, డిప్యూటీ కలెక్టర్ మోవిడివాణి తదితరులు అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి 128 ఫిర్యాదులు అందాయి.

బిల్డర్ వాగ్దానం చేసిన సౌకర్యాలన్నీ కల్పించాలి



ఫ్లాట్స్ కొనుగోలు చేయకముందు బిల్డర్ వాగ్ధానం చేసిన అన్నీ ఏర్పాటు చేయలేదని, తమకు న్యాయం చేయా లని కోరుతూ ఆర్టీఒ ఆఫీసు సమీపంలోని ఆదిత్రి ఎక్సోటికా అపార్ట్ మెంట్స్ నివాసులు స్పందనలో అర్జీ ఇచ్చారు.2020 మార్చి నాటికి ప్రాజెక్ట్ అప్పగించాల్సి ఉన్నా సాకులు చూపి, దాదాపు రెండేళ్లు కాలయాపన చేశారన్నారు. అయితే కనీసం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ తీసుకోలేదని, వారు మాకు చెప్పినట్లు మున్సిపల్ నీటి లైనుగానీ, ప్రత్యామ్నాయ నీటి వసతిగానీ కల్పించలేదన్నారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎన్‌ఒసి కూడా తీసుకోలేదన్నారు. వాటర్ హీటర్ల కోసం సోలార్ పవర్ ఏర్పాటు చేయలేదన్నారు. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ లేని వారు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం పెనాల్టీతో సహా ట్యాక్స్ చెల్లించాల్సి ఉండగా, ఆదిత్రి వారికి మినహాయింపు ఏవిధంగా వచ్చిందని ప్రశ్నించారు. 13 లిఫ్ట్‌లు ఏర్పాటు చేస్తామని, 9 మాత్రమే ఏర్పాటు చేశారని, వాటిల్లో కొన్ని పనిచేయట్లేదన్నారు. సిసి కెమెరాలు లేవని, గేటెడ్ కమ్యూనిటీ సౌకర్యాలలో భాగంగా ఉండాల్సిన ఇంటర్‌కామ్ సరియైన వాకింగ్‌ట్రాక్, కెఫెటేరియా, కార్‌వాష్ వంటివీ లేవన్నారు. సెల్లార్లలో బీముల నుండి నీరు లీకు అవుతుందని, సేల్ అగ్రిమెంట్ ప్రకారం లేట్ పీరియడ్‌కు చదరపు అడుగుకి రూ.7.50 పైసల చొప్పున చెల్లించాల్సి ఉన్నా చెల్లించలేదన్నారు. ప్లంబింగ్ సిస్టమ్‌లో నిత్యం లీకులు ఏర్పాడుతున్నాయని చెప్పారు. కావున బిల్డర్ తమకు వాగ్ధానం చేసినవి అన్నీ ఏర్పాట చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో రెంటాల కోటేశ్వరరావు, పి.ప్రసాదరావు, యం.సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

డాన్‌బాస్కో కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలి

విద్యార్థులను మానసిక వేధింపులకు గురి చేస్తున్న డాన్‌బాస్కో ఐటిఐ కాలేజి కరస్పాండెంట్ గువ్వల బాలరాజుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు స్పందనలో అర్జీ అందచేశారు. తాము చెప్పిన పని చేయకపోతే హాల్‌టిక్కెట్లు కూడా ఇవ్వమని బెదిరిస్తున్నాడని, విద్యార్థులతో బాత్‌రూమ్‌లు కడిగిస్తున్నారని, విద్యార్థులను కులంపేరుతో దూషిస్తున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు నాసర్‌జీ, తదితరులున్నారు.

సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలి



పంచాయతీలు, సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో స్పందనలో అర్జీ అంద చేశారు. గత రెండున్న రేళ్లుగా నిధులు లేక అభివృద్ధి పనులు చేయలేకపోతు న్నామని, రోడ్లు, డ్రెన్లు, తాగునీరు, వీధి దీపాలు మొదలైనవి ప్రజలకు సమకూర్చలేక ఉత్సవిగ్రహాలుగా మారామని ఆవేదన వ్యక్తం చేశారు. 2022-23 సంవత్సరానికి రూ.2010 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.2031 కోట్లు మొత్తం రూ.4041 కోట్లు తక్షణమే పంచాయతీలకు విడుదల చేయాలని కోరారు. గ్రామ వాలంటీర్లు, సచివాలయాలను పంచాయతీలలో విలీనం చేయాలని, సర్పంచ్‌లు, ఎంపిటిసిల గౌరవ వేతనం రూ.15వేలకు, జెడ్పీటిసిల గౌరవ వేతనం రూ.30వేలకు పెంచాలన్నారు. ఉపాధి హామీ చట్టం నిధులు గ్రామాలకే నేరుగా ఇచ్చి, పంచాయితీల ఆధ్వర్యంలోనే పనులు చేయించాలని కోరారు. మైనర్ పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, మైనింగ్ సెస్, ఇసుక వాటా నిధులు, రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రొఫెషనల్ ట్యాక్స్, తదితర పెండింగ్ గ్రాంట్లు ఇవ్వాలన్నారు. పంచాయితీల సొంత నిధుల నుండి, ఆర్థిక సంఘం నిధుల నుండి విద్యుత్ బకాయిలు వసూలు చేయాలని ఇచ్చిన మెమోను రద్దు చేయాలన్నారు. క్లాప్ మిత్రలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే జీతాలు చెల్లించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్లు పరిష్కరించని ఎడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా పంచాయితీ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల శివశంకర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు నెహ్రూ నికేతన్ విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి:రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. డైరెక్టర్ మురళీకాంత్ దాసరి సోమవారం వారిని అభినందించి, వెల్లడించిన వివరాల ప్రకారం గుంటూరు ఫెన్సింగ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొత్తూరులోని ఆక్మే పాఠశాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి



ఫెన్సింగ్ పోటీల్లో నెహ్రూ నికేతన్ విద్యార్థులు షేక్ సుఫియాన్ భాషా, చామర్తి వర్షిత్, గాదెలవర్తి రాజ్ మదూప్, కాంద్రు ఆర్నవ్ పాల్గొని జిల్లా విజేతలుగా నిలిచి, త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అసోసియేషన్ ఛైర్మన్ డిఎస్ క్రిస్టోఫర్, అధ్యక్ష కార్యదర్శులు కనమర్తపూడి సత్యనారాయణ, డి.అశోక్ విద్యార్థులకు పంపిన ధ్రువపత్రాలను మురళీ కాంత్ అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు తెనాలిలో ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలి:మణిపూర్‌లో మహిళల ధన, మాన, ప్రాణాలను కాపాడాలని, మానవ మృగాలను కట్టడి చేయాలని కోరుతూ బాధితులకు సంఘీభావంగా సిపిఎం, సిఐటియూ. ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న ప్రదర్శనలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాలు పాల్గొనాలని సిఐటియూ జిల్లా నాయ కులు కె.బాబుప్రసాద్ కోరారు. మార్కెట్ కూడలిలోని అన్నాబత్తుని పురవేదిక వద్ద కార్యక్రమం జరుగుతుందని, మానవతా వాదులంటూ సంఘీభావ ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు.



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్

జిఎంసి స్పందనకు 28 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

నగర కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ పెద్ది రోజా సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి జగనన్నకు చెబుదాంకు అందే ఫిర్యాదులను అధికారులు భాధ్యతతో పరిష్కరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం యాక్షన్ ప్లాన్ సచివాలయాల వారీగా సిద్దం చేసుకోవాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్మెంట్‌ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలని, విభాగాల వారీగా జగనన్నకు చెబుదాం అర్జీలకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదుదారునికి సమాచారం తెలియచేయాలన్నారు. సమస్య పరిష్కారానికి ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగం 2, పరిపాలన విభాగం సంబంధించి 2 మొత్తం 28 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకష్ణయ్య, రవీంద్ర, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంహెచ్‌ఓ డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ఆర్జీలు అందినట్లు డిప్యూటీ తాసిల్దార్ వాసు తెలిపారు. నివేశ స్థలానికి ఐదు, ఫ్యామిలీ సర్టిఫికెట్ ఒకటి మతం ఆరు ఆర్జీలు అందినట్లు తెలిపారు అర్చరాను ఆయా శాఖల అధికారులకు పంపి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని ఆయన తెలిపారు కార్యక్రమానికి ఎంఈఓ 2 శ్రీనివాసరెడ్డి, ఏఓ డేగల వెంకట్రామయ్య, సిడిపిఓ వెంకటరమణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్

జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం సోమవారం జెడ్పి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యవర్గ ఎన్నికకు ఎన్నికల అధికారిగా జయబాబు, సహాయ ఎన్నికల అధికారిగా పి.నాగరాజు వ్యవహరించారు. అధ్యక్షులుగా సిహెచ్.వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా వై.రామకృష్ణ, కె.అప్పారావు, సెక్రెటరీగా కె.లూర్దురెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.కృష్ణమూర్తి, ఆర్.వి.సింగరయ్య, కె.మురళి, ఎ.సుబ్బారావు, యన్.సుభాని సాహెబ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి.నాగేశ్వరరావు, కె.డానియేలు, జాయింట్ సెక్రెటరీలుగా యస్.నాగభూషణం, టి.సాంబశివరావు, ఇ.ఏసయ్య, ఐ.సాయి బాబు, ట్రెజరర్‌గా టి.ఆంజనేయులురెడ్డి ఎన్నికయ్యారు. తొలుత జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.సుధాకరబాబు, జి.జయబాబు, ఉపాధ్యక్షులు పి.నాగరాజు, గౌరవాధ్యక్షులు ఎన్.వి.నరసింహా రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం సీనియర్ సభ్యులకు సన్మానం నిర్వహించారు.



సచివాలయ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతి లోని ప్రధాన రహదారిలో పురాతన గ్రామ కచేరి స్థలంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ నిర్మాణ పనులను సోమవారం పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు. శంకరరావు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో ఆగిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే సచివాలయం భవన శంకు స్థాపన కార్యక్రమానికి తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట వైసిపి జిల్లా కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు బి.హను మంతరావు, ఎ.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

2 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

పెద్దమద్దూరు వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం పరిశీలించారు. బ్రిడ్జికి కావాల్సిన 5 ప్రధాన పిల్లర్లలో నాల్గింటిని నిర్మించారు. మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి రెండు నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ,ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

నర్సరీ చట్టాన్ని పాటించాలి

ఉద్యానవన శాఖ అధికారి మోహన్

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో 151ఎకరాల్లో పలు నర్సరీలను గురజాల ఉద్యానవన శాఖాధికారి మోహన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, లైసెన్స్ కోసం షెడ్డు నెట్టు చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్టివ్ ప్రూఫ్ నెట్ తో రక్షణ కల్పించాలన్నారు షెడ్డు నెట్టులో డబల్ డోర్ ఉండా లన్నారు 2010 నర్సరీ చట్టం పాటించని పలువురుకు నోటీసులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో వి హెచ్ ఏ పవన్ డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లింగాపురంలో గ్రామ విత్తన పథకంపై అవగాహన

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని లింగాపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో సోమవారం గ్రామ విత్తన పథకం పేజ్ వన్ కార్యక్రమం పై మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్. ఫకీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ బ్రీడర్ విత్తనం నుండి ఫౌండేషన్ విత్తనోత్పత్తి జరుగుతుందని ఈ విత్తనం జన్యూ రిత్య 98 శాతం మొలక విత్తనాన్ని కలిగి ఉంటుందని తెలిపారు. రైతులు విత్తనాలు నిల్వ ఉంచిన ప్రదేశంలో జాగ్ర త్తలు తీసుకోవాలని తరచూ మనం చూడడానికి అణువుగా ఉన్న ప్రదేశం లోనే నిల్వ ఉంచాలని తడి ప్రదేశాలలో విత్తనాలను ఉంచరాదని రైతులకు తెలియజేశారు. సమావేశంలో ఏడిఏ డిఆర్సి శివకుమారి, ఏఈఓ రవి ప్రకాష్ తోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసనల వెల్లువ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మణిపూర్ మారణ హోమానికి నిరసనగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో అఖిలభారత యువజన సమైక్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్,షేక్ సుభాని ,కో కన్వీనర్ బుదాల సాగర్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా నాయకు రాలు చెరుకుపల్లి నిర్మల మాట్లాడుతూ ఏ రాజ్యాంగం ప్రకారం నరేంద్ర మోడీ, అమిత్ షా ఎన్నికయ్యారో అదే రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. అధికారమే ధ్యేయంగా బిజెపి తీరు ఉందని దేశంలోని అనేక రాష్ట్రాల్లో మతకల్లోలాలు రేపుతోందని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నోరు మెదపకపోవడం అమానుషమని, ప్రధాని మోడీ మణిపూర్ ఘటనలను ఖండించకపోవడం శోచనీయమని అన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పూర్తిగా వైఫల్యం చెందిన అమిత షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బిజెపి కుట్రని దేశ ప్రజలు తెలుసుకొని రాబోయే రోజుల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఎఐవైఎఫ్ నాయకులు పి.మార్క్, ఎన్. ఆనంద్,రూప్, ఎన్ఐవైఎఫ్ నాయకులు పులిపాటి శశి, మహిళా సమాఖ్య నాయకులు యస్. దేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మణిపూర్ సంఘటన మానవత్వాన్ని మంట గలిపే విధంగా ఉందని సీమాంధ్ర శ్రేయస్సు సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అల్లాభ క్షు అన్నారు. స్థానిక తహశీల్దార్ కా ర్యాలయం ఎదుట అన్ని పార్టీలు,కుల సం ఘాల నాయకులతో కలసి నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. అల్లాభక్షు మాట్లాడుతూ మణిపూర్‌లో మానవత్వం మంట కలిసి పోతుంటే చూస్తూ ఊరుకున్న భారత దేశ పాలకులారా భారతదేశ యువతి, యువకుల్ని బానిసలుగా మారుద్దా మను కుంటున్నారా అని ప్రశ్నించారు. మానవ రూ పం లో ఉన్న మృగాలు మహిళ లోకా న్ని నగ్నంగా ఊరేగిస్తూ దుర్మార్గంగా హింసించారంటే ఇది ప్రజాస్వామ్య దేశమా? అని ప్రశ్నించారు. మణిపూర్‌లో శాంతి భద్ర తలను కాపాడి,దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ జి.సుజాతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎ.మోహన్, ఎం.భాస్కర్‌రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మణిపూర్ ఘటనలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన రెంటచింతలలో క్రైస్తవ పాస్టర్లు నిరసన ప్రదర్శన చేపట్టారు. కుకీ తెగలపై దాడులు పెరిగిపోయాయని మానభంగాలు హత్యలు నిత్యకృతంగా మారాయని పాస్టర్ ఐజాక్ అన్నారు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. పాస్టర్లు యేసుదానం, మరియదాసు, ఎస్. జోసఫ్, సుశీలమ్మ,కోటిరెడ్డి పాల్గొన్నారు.





చిలకలూరిపేటలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీమాంధ్ర శ్రేయస్సు సాధన సమితి



రెంటచింతలలో పాస్టర్ల నిరసన ప్రదర్శన

గుర్రం జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

గుర్రం జాషువా 52వ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని జాషువా కళాప్రాంగణంలోని జాషువా విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రం తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారా లను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి అని అన్నారు. అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుబడిన నవయుగ కవి చక్రవర్తి జాషువా అని, తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించారని కొనియాడారు. పట్టణంలోని జాషువా విగ్రహం వద్ద జాషువా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు సిహెచ్. జాన్ సుందర్ రావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జాషువా సమైక్య కమిటీ సభ్యులు ఆర్.ప్రసన్న, జి.కమలారం, బి.రవికుమార్, ఎం.వెంకట్రావు, పి. విజయ్, దేవ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వెంకట్రావు పద్య పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని కవికోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాషువా విగ్రహానికి మాజీ మంత్రి, టిడిపి నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గుర్రం జాషువా సాహిత్యాన్ని అందరూ తెలుసుకోవాలని సూచిం చారు. ముఖ్యంగా నేటి యువత ఇంగ్లీష్ మీడియం మోజులో పడి తెలుగు భాషను రాయలేక పోతున్నారని అన్నారు. నేటి యువత జాషువా సాహిత్యాన్ని చదవటం ఎంతైనా అవసరమని అభిప్రాయపడ్డారు. జాషువా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ సభ్యులను కన్నా అభి నందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, సంస్థ అధ్యక్షులు పి ఇర్మియా , కార్యదర్శి సురేష్ బాబు, జాన్ బాబు, జయకుమార్, ప్రశాంత్, బంక కిషోర్, సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, ఎఐటియుసి సత్తెనపల్లి ఏరియా అధ్యక్షులు కె.శ్రీనివాస్, టిడిపి నాయకులు ఎ. నాగేశ్వరరావు, టి.అంబిక, జి.శీనివాసరావు, ఎల్ రవి, డి.జానకిరామయ్య, పి.ఆంజనేయులు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వివక్షపై అక్షరంతో అసమాన యుద్ధం చేసిన విశ్వ నరుడు జాషువా సాహితీ సమరం నేటికి సమకాలీనమని పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్ అన్నారు.



సత్తెనపల్లిలో జాషువా విగ్రహానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణ

సోమవారం జాషువా వర్ధంతిని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి విశ్వనరుడను నేనని గర్వంగా ప్రకటించుకున్న జాషువా పల్నాడు జిల్లాకు చెందిన వాడే కావటం మనకు గర్వకారణం అన్నారు. నేటి తరానికి జాషువా సాహిత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పి.నాగేశ్వరరావు, సిహెచ్ రమణయ్య, జి.రాము, వి.అఖిల్, సిహెచ్ డాని, బి.అనిల్, పి.రామచంద్రరావు, సిహెచ్ మోజెస్ పాల్గొన్నారు.



వినుకొండలో జాషువాకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కన్నెగంటి హనుమంతు ఫౌం డేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జాషువా కవితలతో సమాజంలోనే చెడును కడిగి పారే శారన్నారు. అలాంటి వ్యక్తికి జ్ఞానపీఠ అవార్డు రాకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో జి.నాసర్‌రెడ్డి, ఎన్.మల్లయ్య, పాస్టర్ ఐజాక్, నగేష్, చంద్రకళ, రమణారెడ్డి పాల్గొన్నారు



రెంటచింతలలో జాషువాకు నివాళులర్పిస్తున్న కన్నెగంటి హనుమంతు ఫౌం డేషన్



ప్రమాదాలు జరుగుతున్నా..
హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయరే?

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని పరిధిలోని కుంచనపల్లి గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు నుండి జాతీయ రహదారి వైపు వెళ్లే మలుపు వద్ద నిత్యం ఏదో ఒక వాహనం అదుపు తప్పుతూనే ఉంది. సర్వీస్ రోడ్డుపై అధికంగా వర్షపు నీరు చేరి, చెరువును తలపించేలా మారింది. విజయవాడ వైపు నుండి కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాలకు, వివిధ గ్రామాలకు వైపు వెళ్లే వాహనాలు, ఈ మార్గం గుండా ప్రయాణించాల్సి ఉంటుంది. అదే విధంగా, కుంచనపల్లి సర్వీస్ రోడ్డు నుండి జాతీయ రహదారి పైకి వెళ్ళు ద్విచక్ర వాహనాలు, ఆటోలు మలుపు తిరిగే సమయంలో వర్షపు నీరు నిల్వ ఉండడం వలన వాహనాలు జారి, అదుపుతప్పి, ప్రమాదాలకు గురవుతున్నాయి.వాహనదారులు గాయాల పాలవుతున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి అక్కడ ఇదే పరిస్థితి. కనీసం ఈ సర్వీస్ రోడ్డుపై హెచ్చరిక బోర్డు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు, కుంచనపల్లి గ్రామస్తులు కోరుతున్నారు. సర్వీస్ రోడ్డుపై వర్షపు నీరు, వ్యర్థపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలోకి వాటిని మళ్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, కోరుతున్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో మేలు

ప్రజాశక్తి-పెదనందిపాడు



సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి అన్నారు. వరగానిలోని రైతన్న కోల్డ్ స్టోరేజ్ లో సోమవారం ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులు అధికంగా వాడటం వలన భూసారం దెబ్బతిని పొలాలు చౌడుబారిపోతున్న విషయాన్ని రైతులు గమనించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మదమంచి వాసు, ఎబీపాలెం సొసైటీ చైర్ పర్సన్ కూరేటి భూషయ్య, రాజుపాలెం సర్పంచ్ కె.నాగ మల్లేశ్వర రావు, వైసిపి సీనియర్ నాయకులు కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణంలోని విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకులో సోమవారం బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంకు సభ్యుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో 90 శాతం మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు 27500 రూపాయలు అందజేశారు. సందర్భంగా బ్యాంకు డైరెక్టర్ సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ సభ్యులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పివి రమణ రావు, జోనల్ మేనేజర్ సిహెచ్ విఆర్ సుబ్రహ్మణ్యం, బ్రాంచ్ మేనేజర్ కె వి బి పి ప్రసాద్, బ్యాంక్ సభ్యులు పాల్గొన్నారు.

పసుపు రైతులకు ఉచిత మధ్యాహ్న భోజనం

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఊహించని విధంగా అకస్మాత్తుగా పసుపు రేట్లు పెరిగాయని పసుపు సాగు చేస్తున్న రైతులు సాగు పెంచాలని దుగ్గిరాల వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ షేక్ బాజీ కోరారు. యార్డులో పసుపు అమ్మి న రైతులకు ప్రతి రోజు ఉచిత మధ్యాహ్న భోజనం అందించే పథకాన్ని సోమవారం ప్రారంభించారు. గతంలో ఈ పథకం ఉన్నప్పటికీ కరోనా కారణంగా 2019లో నిలిపివేశారు, తిరిగి సోమవారం నుండి ప్రవేశపెట్టారు. దూర ప్రాంతం నుండి యార్డుకు వచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా ఈ పథకం ప్రవేశపెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపం వాణి జెడ్పిటిసి మేకతోటి అరుణ సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ మోరంపూడి సర్పంచ్ ఇత్తడి రమేష్ నాయకులు జానీ భాష యార్డ్ సెక్రటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఆ ఇళ్లల్లోకి సీఎం వెళ్తే పరిస్థితి తెలుస్తుంది

టిడ్కో ఇళ్ళను సందర్శించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంలోని టిడ్కో ఇళ్లను మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో పొన్నూరు పట్టణంలో రూ.178 కోట్లతో 2368 అపార్టుమెంట్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, దాదాపు 70 శాతం పనులు పూర్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల దాటుతున్నా ఇక్కడ ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. టిడ్కో 2368 ఇళ్లల్లో దాదాపు 1600 దాకా తామే ఇచ్చామని వైసిపి వాళ్ళు ఆర్భాటంగా చేశారని, అక్కడ చూస్తే కేవలం 30 మంది మాత్రమే నివసిస్తున్నారని అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యుత్ మరమ్మతులు, మైనర్ రిపేర్లు, రిపేర్ వర్క్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని బాగుచేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 300 మంది లబ్ధిదారు లను తీసివేశారని, ఇంకా వివరాలు బయటకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. వర్షం కురిస్తే ఇంట్లోకి నీళ్లు కారుతున్నాయి కొన్ని ఇళ్లల్లోకి వెళ్తే చెదలు పట్టి ఉన్నాయని, సీఎం జగన్ ఆ ఇళ్లల్లోకి వెళ్తే పరిస్థితి తెలుస్తుందని అన్నారు. ఎంత మంది లబ్ధిదారులు డబ్బులు కట్టినా తీసేశారు, వాళ్లకు ఎంత తిరిగివ్వాలి, ఎప్పటిలోగా ఇస్తారనే సమాచారం విషయమై ప్రస్తుత కమిషనర్‌కు ఫోన్ చేస్తే, వాళ్ల అబ్బాయి మాట్లాడుతున్నారని, ఇది తనకు ఎదురైన అనుభవమని నరేంద్ర చెప్పుకొచ్చారు.



విద్యారంగానికి వేజళ్ళ వెంకట సుబ్బారావు సేవలు గొప్పవు

వేజళ్ల వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయులకు సత్కారం, ఆశ్రమానికి విరాళం

ప్రజాశక్తి-తెనాలి

విద్యారంగంపై మక్కువతో ఆ రంగానికి వేజళ్ళ వెంకట సుబ్బారావు చేసిన సేవలు అనిర్వచనీయమని చెన్నైకి చెందిన గురునానక్ కళాశాల ప్రొఫెసర్ కె.జి. సంజీవబాబు అన్నారు. విశ్రాంత వ్యవసాయాధికారి వేజళ్ళ వెంకట సుబ్బారావు వర్ధంతిని వేజళ్ళ వెంకటసుబ్బా రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంజీవ బాబు మాట్లాడుతూ వ్యవసాయశాఖలో ఉద్యోగం చేసినా, విద్యారంగంపై సుబ్బారావుకు మక్కువన్నారు. ఆయన పేరున బిసి కాలనీలో పాఠశాల భవనం రూపుదిద్దుకోవటమే అందుకు నిదర్శనంగా చెప్పారు. పేద విద్యార్థులకు ఆ పాఠశాల ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందన్నారు. ఈ సందర్భంగా 30 ఏళ్లుగా వృద్ధులకు ఆశ్రయం కల్పించి, మహాత్మాగాంధి సేవాశాంతి ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న వజ్రాల రామలింగాచారిని సత్కరించి, ఆశ్రమం నిర్వహణకు రూ.25వేల నగదును ట్రస్టు తరపున వేజళ్ళ నవ్య అందించారు. అలాగే విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కల్పిస్తూ ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు కె.భాగ్య లక్ష్మి, పి.సౌజన్య, డి.మల్లిక, కె.పద్మావతి, టి.రాంబాబును సత్కరించారు. ఆయా పాఠశాలలకు గ్రంధాలయ పుస్తకాలను బహూకరించారు. వేజళ్ళ వెంకటసుబ్బారావు పురపాలక ప్రాథమిక పాఠశాలకు విద్యా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రావి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, వేజళ్ళ ఝాన్సిలక్ష్మి, బి.శివసాయిప్రసాద్, పి.భాస్కరరావు, వి.గోపి, ఎ.వెంకటేశ్వరరావు, టి.శివప్రసాద్, రాజేంద్ర కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను, ఆశ్రమ నిర్వాహకుని సత్కరిస్తున్న ట్రస్టు సభ్యులు

'బాబుజి' చిత్రంలో సన్నివేశాలు చిత్రీకరణ

ప్రజాశక్తి-తెనాలి

బాబుజి చిత్రంలో కొన్ని సన్నివేశాలను సోమవారం చిత్రీకరించినట్లు దర్శకులు దిలీప్ రాజా తెలిపారు. స్థానిక సుల్తానాబాద్‌లోని రత్నా ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో దిలీప్ రాజా మాట్లాడుతూ భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్‌పై బాబుజి పేరిట చిత్రం నిర్మిస్తున్న నేపథ్యంలో ఆ చిత్రానికి సంబంధించి బాబూ జగ్జీవన్ రామ్, లాల్ బహుదూర్ శాస్త్రి మధ్య జరిగిన సంభాషణలను తెరకెక్కించామన్నారు. భాతర తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినెట్‌లో లాల్ బహుదూర్‌శాస్త్రి రైల్వే మంత్రిగాను, బాబు జగజ్జీవన్‌రామ్ కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో తమిళనాడు వద్ద జరిగిన రైలు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ లాల్ బహదూర్‌శాస్త్రి మంత్రి పదవికి రాజీనామా చేయడం, ఆ బాధ్యతలను కూడా జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అప్ప గించటం వంటి సన్నివేశాలను చిత్రీకరించినట్లు తెలిపారు. కాగా జగజ్జీవన్‌రామ్ పాత్రను మాజి సైనికులు మిలటరి ప్రసాద్, లాల్ బహుదూర్‌శాస్త్రి పాత్రను స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ రిటైర్డ్ డిఐజి బాలస్వామి పోషించారు.



లాల్ బహదూర్‌శాస్త్రి, జగజ్జీవన్‌రామ్ పాత్రదారులు

చేనేతలకు ఉపాధి కల్పించాలని వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

చేనేత కార్మికుల చేత యూనిఫామ్ బట్టలు నేయించి ఒకటి నుండి పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం వాటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం కోరింది. సోమవారం ఆప్కో కమిషనర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేసింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులతో యూనిఫామ్ నేయించి ఆప్కో ద్వారా విద్యార్థులకు వాటిని అందించేవారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అలా చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, అధ్యక్షులు జె. శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ఎస్ దశరథ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో మన ఇల్లు వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదానం చేశారు. క్లబ్ వ్యవస్థాపకులు కాకరపర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్లబ్‌సభ్యులు పాదర్తి వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె వసంత లక్ష్మి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేసినట్లు చెప్పారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల పాలు చేయొద్దన్నారు. కార్యక్రమంలో క్లబ్ బృందం డాక్టర్ కొత్తపల్లి రాజ్‌కుమార్, పి.వెంకటేశ్వరరావు, కె.రమేష్ కృష్ణ అయినాల మల్లేశ్వరరావు, పి.ఆదిలక్ష్మి, ఆశ్రమం నిర్వాహకులు చుండూరు భారతి పాల్గొన్నారు.

బాలికల హైస్కూల్ కు దోస్త్ వారి చేయూత

ప్రజాశక్తి-దుగ్గిరాల



ఇటీవల కురుస్తున్న వర్షాలకు స్థానిక బాలికల హై స్కూల్ ప్రవేశ ద్వారం వద్ద నీరు నిల్వ నుండి విద్యార్థినిలు నడపడానికి చాలా ఇబ్బందికరంగా మారింది. దీనితో ప్రధానోపాధ్యాయిని శోభ దేవి గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ వారిని అభ్యర్థించారు దోస్త్ వారు స్టోన్ డస్ట్ వేయించి సమస్యను పరిష్కరించారు.

భారీ వర్షం వస్తే ఇళ్లు మునుగుతాయి

ప్రజాశక్తి-మంగళగిరి

ఇందిరానగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే భారీ వర్షం వస్తే కనుక ఇబ్బంది అవుతుందని, ఇక్కడి ఇళ్లు మునుగుతాయని, ఆరవ వార్డు మాజీ కౌంటర్ మునగపాటి వెంకటేశ్వరరావు అన్నారు. రెండు వార్డుల్లో భారీ వర్షం పడితే ఆ ప్రాంతానికి నీరు వస్తుందని, ఇళ్లు మునిగిపోయే అవకాశం ఉందని అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు వివాదాలు సృష్టించకుండా ఉంటే బాగుంటుందని అన్నారు. ఇక్కడ లేని సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం వల్ల వివాదం నెలకొనే అవకాశం ఉందన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పట్ల హర్షం

ఇందిరానగర్ లో యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ హాల్‌ను 25 సెంట్ల స్థలంలో నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.


వెంకటపాలెంలో సభ దగ్గరకు వస్తున్న లబ్ధిదారులు

సిఎం సభకు భారీగా లబ్ధిదారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధానిలో పేదలకు ఇళ్లనిర్మాణం శంకుస్థాపన సభకు తుళ్లూరు మండలం వెంకటపాలెంకు గుంటూరు,ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి ప్రజలుపెద్ద సంఖ్యలో తరలించారు. ఆర్‌టిసి బస్సుల ద్వారా రెండు జిల్లాల నుంచి లబ్ధిదారులను వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది తొడ్కొని వచ్చారు. పలువురు లబ్ధిదారులకు సిఎం జగన్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు అందించారు. వెంకటపాలెంలో 25 కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అధికారుల ఇళ్ల నిర్మాణ పత్రాలు పంపిణీచేశారు. తొలుత సిఎం కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణంకు శంకుస్థాపన చేయగా అదే ప్రాంతానికి వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. కృష్ణాయపాలెంలో భూమి పూజ,పైలాన్ ఆవిష్కరణ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం నమూనా గృహాలను పరిశీలించారు. అనంతరం వెంకటపాలెంలో జరిగిన బహిరంగ సభలో సిఎం పాల్గొన్నారు. మంత్రులు జోగిరమేష్, విడదల రజనీ, అంబటిరాంబాబు, ఆదిమూలపు సురేష్,జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ కత్తెర క్రిస్టినా, మేయర్ కావటిమనోహర్‌నాయుడు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


రాజధాని కృష్ణాయపాలెంలో లబ్ధిదారుతో గృహప్రవేశం చేసిన ముఖ్యమంత్రి


ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ స్వాగతం


అప్పిరెడ్డి స్వాగతం


పిన్నెల్లి రామకృష్ణారెడ్డి


కల్పలతా రెడ్డి


మేయర్ కావటి


హెనీ క్రిస్టీనా


జగన్‌తో మర్రి రాజశేఖర్


జగన్‌తో డొక్కా మాణిక్యవరప్రసాద్, మురుగుడు హనుమంతరావు




సభకు హాజరైన లబ్ధిదారులు, ప్రజలు

మొక్కనాటుతున్న ముఖ్యమంత్రి




లబ్ధిదారులతో ముఖ్యమంత్రి జగన్



లబ్ధిదారుకు ఆశిస్సులు


నూతన గృహాన్ని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి





పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లావు రత్తయ్య, తదితరులు

విజ్ఞాన్ వర్సిటీలో 'ముదుఘంటికలు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు :తెలంగాణ జనసత్తా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ముదుగంటి సుధాకర్‌రెడ్డి రచించిన 'ముదుఘంటికలు' పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ 'ముదుఘంటికలు' పుస్తకం సామాజిక చైతన్యానికి, సామాజిక వికాసానికి చైతన్య కరదీపికగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచికి మారుపేరుగా మసులు కోవాలని, ప్రతి పౌరుడు చైతన్యవంతుడై ప్రశ్నించేతత్వం, జవాబుదారీతనం అలవర్చుకొని దేశ సౌభాగ్య సాధానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను ఎదురించడమే నా లక్ష్యమని, సమాజానికి మేలుకొలుపుగా మార్గదర్శిగా నిలవాలన్న ఆశయంతో, ఆలోచనతో నవసమాజానికి ఈ పుస్తకాన్ని అందించానని అభిప్రాయపడ్డారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ ముదుగంటి సుధాకర్‌రెడ్డిని విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా సన్మానించారు.

వివిఐటిలో డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సదస్సు

ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో సోమవారం డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ పై సదస్సు నిర్వహించారు. కళాశాల్లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఐఈటిఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో భారత్ ఎలక్ట్రానిక్స్ పరిశోధనా విభాగం మాజీ డైరెక్టర్ ఎంవి రాజశేఖర్ ముఖ్యవక్తగా పాల్గొన్నారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ డ్యూయల్ బ్యాండ్ సర్వైలెన్స్ రాడార్ పనితీరు, రాడార్ ట్రాకింగ్, బాటిల్ ఫీల్డ్ సర్వైలెన్స్ రాడార్, క్షిపణులు పనిచేసే విధానాన్ని వివరించారు. డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, అవిష్కరణలను తెలియజేశారు. డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగంపై అవగాహన పెంచుకుని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎస్ కుమారస్వామి, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఎంవి భానుమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.


రాజశేఖర్‌ను సత్కరిస్తున్న వివిఐటి బృందం

గ్రంథాలయ సేవాగరిష్టులు అయ్యంకి, వెలగా

శాసన మండలి మాజీ స్పీకర్ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు

గ్రంథాలయాల సేవలో జీవితాలు చరితార్థం చేసుకున్న మహనీయులు గ్రంథాలయ పితా మహుడు అయ్యంకి వెంకట రమణయ్య, గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగా వెంకటప్పయ్య అని మాజీ శాసనమండలి స్పీకర్ మండలి బుద్ద ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బందావన్ గార్డెన్స్, వెంకటేశ్వరస్వామి దేవస్థానం, పద్మావతి కళ్యాణ వేదికపై అన్నమయ్య సేవా సమితి ఆధ్వర్యంలో గ్రంథాలయ సేవా పురస్కార సభ ఘనంగా నిర్వహించారు.మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమం స్వాతంత్రోద్యమంతో సమాంతరంగా సాగి, స్వరాజ్య సమరానికి ఉద్దీపనం చేసిందన్నారు. గత 15 సంవత్సరాలుగా గ్రంథాలయ ఉద్యమంతో పాటు లబ్ద ప్రతిష్టలైన ప్రముఖులకు అయ్యంకి, వెలగా పురస్కారాలు అందించటం ముదాహమన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ, సామాజిక సేవకులు లేళ్ళ వెంకటేశ్వరరావు, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ కాళిదాసు పురుషోత్తంలను అయ్యంకి, వెలగా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ప్రొఫెసర్ కొలా 'సామాజిక మాధ్యమం- పుస్తక భవితవ్యం' అంశంపై ఆతిథ్య ప్రసంగం చేశారు. ప్రొఫెసర్ అయ్యంకి మురళీకష్ణ పురస్కారాలను అందజేశారు. గ్రంథాలయ ఉద్యమ నేత కీర్తిశేషులు పాతూరి నాగభూషణం వర్ధంతి సందర్భంగా సభికులు నివాళులర్పించారు. కార్యక్రమాన్ని పావులూరి శ్రీనివాసరావు నిర్వహించగా, చిట్టిపోతు మస్తానయ్య సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వెలగా హరి సర్వోత్తమరావు, గ్రంథాల్వార్ లంకా సూర్యనారాయణ, అన్నమయ్య గ్రంథాలయ గ్రంథ పాలకురాలు సుభాషిని తదితరులు పాల్గొన్నారు.



లేళ్ల వెంకటేశ్వరరావు, కాళిదాసును సన్మానిస్తున్న మండలి బుద్ధప్రసాద్ తదితరులు

ఆర్‌విఆర్‌జెసి ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు : వివిధ బహుళజాతి కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల నుండి నలుగురు ఎంబిఎ విద్యార్థులు అధిక ప్యాకేజితో ఉద్యోగ అవకాశాలు లభించటం గర్వకారణమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి ప్రసిద్ధి చెందిన వివిధ అంతర్జాతీయ కంపెనీలలో ఇప్పటికీ ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థుల సంఖ్య 1208కి చేరిందని తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఎంబిఎ విద్యార్థులను సోమవారం కళాశాల యాజమాన్యం అభినందించింది. దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యాపార రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని, అందుకు ఎంబిఎ విద్యార్థుల ప్రతిభ కీలకమని, భవిష్యత్ దృష్టితో కంపెనీల అవసరాలకు అనుగుణంగా ఎంబిఎలో ఆధునిక టెక్నాలజీ కోర్సులను ప్రవేశ పెట్టటం ద్వారానే తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు సులభతరం అవుతున్నాయని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ శ్రీకృష్ణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్.శ్రీనివాసరావు, వి.జగదీశ్, చక్రధర్ పాల్గొన్నారు.



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ తదితరులు